## రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవల్ ఆరోగ్యాన్ని కాపాడాలి

### అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐకేఎస్ ఏఐఏడబ్ల్యూ యు నిరసన



అమరచింత వనపర్తి డిసెంబర్ 23 జనం రిపోర్టర్: రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లెవల్ ఆరోగ్యాన్ని కాపాడా తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దతు ధర కు చట్టబద్ధత కల్పించాలని రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్ హర్యానా సరిహద్దు అయిన కన్ను వాడి ప్రాంతంలో నవంబర్ 26 నుంచి నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఇప్పటికీ 70 ఏళ్ల వయసు ఆయన వృద్ధుడు 27 రోజులపాటు నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రైతంగ ఉద్యమంలో ఇచ్చిన రాతపూర్వకంగా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది ఆదివారం రోజు డాక్టర్లు పరీక్షించి జగ్జీత్ సింగ్ దలేవాల్ ఆరోగ్యం పూర్తిగా అవయవాలు దెబ్బతింటున్నాయని రిపోర్టు ఇచ్చారు కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసి రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల ఆత్మహత్యలు ఆపాలని అదేవిధంగా రైతు ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణయ్య మోహన్ శంకర్ యువకర్ణ పెంటన్న మాసన్న హనుమంత శ్రీను యువజన సంఘం నాయకులు ఫయాజ్ విష్ణు ఇస్మాయిల్ అరవింద్ పాల్గొన్నారు.

## కె వి పి ఎస్ ఆధ్వర్యంలో పేద క్రైస్తవులకు చీరల పంపిణీ



అమరచింత మనం డిసెంబర్ 23 జనం రిపోర్టర్: అమరచింత మండల కేంద్రంలోని కె వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు.ఎస్ ఈ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో. స్థానిక ఎంబి చర్చ్ పాస్టర్ ఎం ఎస్ హ్యాపీ ఫాల్ తో సోమవారం ఒంటరి మహిళలు. వృద్ధులు వికలాంగ మహిళలకు 70 మందికి క్రిస్మస్ పండుగ ను పురస్కరించుకొని ఉచితంగా చీరలుపంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ. కె వి పి ఎస్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా పేద మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పేదలు కొత్త బట్టలు ధరించి సంతోషంగా జీవించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ఈ ఉచిత చీరలు పంపిణీ చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## బేతపూడి గ్రామంలో ప్రజా సంఘాల సెమీ క్రిస్మస్ వేడుకలు



రేపల్లె డిసెంబర్ 23 జనం రిపోర్టర్: ప్రజాసంఘాలు క్రిస్మస్ ఆటలు, ముగ్గులు,డ్యాన్స్ పోటీలుతో బేతపూడిలో పండగ వాతావరణం.. ప్రజలకు ఐక్యతే పెద్ద బలం..ఆటలు పోటీలు ఐక్యతకు దోహద పడతాయని..సిఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ అన్నారుఠి ఎస్ఎఫ్ఐ-సిఐటియు- డివైఎఫ్ఐ-ఐద్వా సంఘాలు ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆటలు, ముగ్గులు,డ్యాన్స్ పోటీలు బేతపూడి గ్రామంలో నిర్వహించటం జరిగింది.బహుమతులను వెలమవారిపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ క్రాప.రాహుల్ కుమార్ ఆర్థిక తోడ్పాటుతో అందజేయడం జరిగిందిఠి ఐక్యత కొరకు ఆటలు అనే ఉద్దేశంతో ప్రజసంఘాలుగా అందరూ ఒకచోట సంతోషంగా గడపటానికి క్రిస్మస్ ఆటలు,ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లాఅధ్యక్షులు సిహెచ్.మణిలాల్,డివైఎఫ్ఐ%బ% నాయకులు కేవీ. లక్ష్మణరావు,ఐద్వా నాయకులు కే.ఝాన్సీ, ఉన్న ఎస్ఎఫ్ఐ నాయకులు వై.నవీన్ లు తెలిపారుఠి పోటీలో ముగ్గులు,రన్నింగ్,లెమన్ స్పూన్,మ్యూజికల్ చైర్స్,నడుస్తూ సూదిలో దారం,యువకులకు స్లోసైకిలింగ్,డ్యాన్స్, పాటలు పాడటం పోటీలు నిర్వహించి అని విభాగాలో 3బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రజాసంఘాలుగా ప్రజలకు వచ్చే సమస్యల మీద పోరాటాలు చేయడంతో పాటు పండగల లాంటి సందర్భంలో ప్రజలతో ఉండాలని ఆటలుపోటీలు నిర్వహిస్తున్నామని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని చదివించటం ద్వారా సాధ్యమవుతుందని అనేకమంది బేతపూడి గ్రామంలో ఆటో,మైక్ సెట్,పెయింటర్స్,భవననిర్మాణ కార్మికులగా, వ్యవసాయ కార్మికులుగా ఉపాధి పొందుతునా నేపథ్యంలో అనేక సమస్యలు ఎదురుకొంటున్నారు,ఈ సమస్యలు పరిష్కారంలో సిఐటియుగా మీ అందరికీ ఇప్పటికే తోడ్పాటుఇస్తున్నాము,భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొనే అన్ని సమస్యలు పరిష్కారం కోసం ప్రజాసంఘాలు పూనుకొంటమని ప్రజలంతా ఐక్యంగా ఉండటం ద్వారా సమస్యలపై ఉమ్మడి పోరాటం చేయటం ద్వారా విజయం సాధించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ, సీఐటీయు,ఐద్వా నాయకులు పి.నిఖిత, జె.ధర్మరాజు,బి.నాగరాజు,కే.ఆశీర్వాదం కే.రమేష్,బేతపూడి గ్రామసంఘ పెద్దలు కే.మస్తాన్,సుబ్రహ్మణ్యం, కారుమూరు. రామారావు,రవి తదితరులు పాల్గొన్నారు...

## ఆర్ డి ఓ గ్రీవెన్స్ కు 3 అర్జీలు

రేపల్లె డిసెంబర్ 23 జనం రిపోర్టర్: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ప్రజా సమస్యల వేదిక గ్రీవెన్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డిఓ రామలక్ష్మి తెలియజేశారు ఈ సందర్భంగా ఆర్డీవో వచ్చిన దరఖాస్తులను వివరిస్తూ , రేపల్లె నందు రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ప్రజా సమస్య వల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమం నకు వచ్చిన ఫిర్యాదు వివరములు1. చెరుకుపల్లి మండలం గోదవల్లి గ్రామం నందు గంటా శివ నాగేశ్వరరావు అనువారు తమకు గూడవల్లి గ్రామంలో 2.80 సెంటు సెంట్లు భూమి కలదని సదరు భూమిని మోటూరు ధనలక్ష్మి అని వారి పేరు న ఆన్లైన్ జరగబడినదని సదరు భూము వారిదని మోటూరి ధనలక్ష్మి పట్టాదారు పాస్ పుస్తకం రద్దు పరచి తమకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ, ఒక అర్జీ 2. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామం నందు తన పట్టా భూమి పక్కన ప్రభుత్వ భూమి డొంక కలదని దాని యందు మురుగునీరు పోవుటకు తూములు అడ్డముగా వేసినారని దానివలన తన పొలంలోకి వెళ్ళుటకు అవకాశం లేకుండా ఉన్నదని కావున సదర సమస్యనుపరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. రేపల్లె మండలం బేతపూడి గ్రామం నుండి కర్రా అర్జున్ రావు అను వారు తన ఇంటి వద్ద నుండి మురుగు కాలువలను పూడిక తీయించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం మూడు అర్జీలు నమోదు చేశారు అని తెలిపారు ఈ అర్జీలను త్వరితగతిన సంబంధిత అధికారుల చేత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ రామలక్ష్మి తెలియజేశారు

## ఘనంగా బార్ అసోసియేషన్ వారి క్రిస్మస్ వేడుకలు



రేపల్లె డిసెంబర్ 23 జనం రిపోర్టర్: రేపల్లె బార్ అసోసియేషన్ నందు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బార్ర్ ప్రెసెంట్ అయినటువంటి కేశన వెంకట గోపాలరావు క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కేసర వెంకట గోపాలరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు క్రీస్తు చూపిన ప్రేమ దయ దాతృత్వ గుణాలు ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు ప్రపంచ దేశాలు క్రిస్మస్ పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకుంటారని తెలిపారు ఈ సందర్భంగా న్యాయమూర్తులకు న్యాయవాదులకు మరియు కోర్టు స్టాఫ్ కి వారికి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులందరూ పాల్గొన్నారు... రేపల్లె బార్ అసోసియేషన్ నందు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బార్ర్ ప్రెసెంట్ అయినటువంటి కేశన వెంకట గోపాలరావు గారు క్రిస్మస్ కేక్ కట్ చేసి న్యాయమూర్తులకు , న్యాయవాదులకు మరియు కోర్టు స్టాఫ్ కి వారికి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు

## అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

## ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు

### అన్నదాన కార్యక్రమానికి హాజరైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



అమరచింత వనపర్తి డిసెంబర్ 23 జనం రిపోర్టర్: అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములకు అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ సోమవారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి టీపీసీసీ అధికార ప్రతినిధి పిసిసి చైర్మన్ కల్లుగీత



డిపార్ట్మెంట్ కేశం నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గౌడ్ మాట్లాడుతూ 40 రోజులపాటు అయ్యప్ప మాలలో ఉన్న స్వాములకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అరుణ్ కుమార్ కుటుంబాన్ని అయ్యప్ప స్వామి సల్లగా చూడాలని కోరారు. తమకు బిక్ష ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నేత అరుణ్ కుమార్ కు అయ్యప్ప స్వాములు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి విష్ణు యాదవ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంత్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాష్, అమరచింత మండలం మాజీ యువజన అధ్యక్షులు శ్యాం కుమార్ , అమరచింత పట్టణ అయ్యప్ప భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సహకారంతో

## నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి

## ఆధ్వర్యంలో నిరుపేదలకి సరుకులు పంపిణీ



డిసెంబర్ 23 పొదిలి జనం రిపోర్టర్: సామాజిక బాధ్యత తీసుకుందాం ,నలుగురికి మంచి జరిగే ఆలోచనల గురించి కూడా స్నేహితుల దగ్గర మాట్లాడుతూ అలాంటి కార్యక్రమాలలో బాగస్వామ్యం అవుదాం అని హెూప్ ఫౌండేషన్ సభ్యులు మిగతా సొసైటీ వాళ్లతో కూడా చేతులు కలిపి ఆకలిగా ఉన్న నలుగురికి ఆకలి తీరుస్తూనే ఒక్కరు కూడా ఆకలితో ఉండకూడదు అని ఒక మంచి బాధ్యతతో కొన్ని సొసైటీ వాళ్లతో మంచి కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు ఇందులో భాగంగా నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి నీ కూడా వారి కుటుంబ సభ్యులలో ఒకటిగా చేర్చుకొని ప్రతి నెల కొందరికి సరుకులు అందిస్తూ వస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఈ డిసెంబర్ నెలకి కూడా కొందరికి సరుకులు పంపిణీకి సహకరించినారు. నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వారు కొంత టైం తీసుకుని అయినా నిజంగా పేదరికంలో బ్రతుకుతున్న నిరుపేదలను వెతికి ఈరోజు ఒక కుటుంబానికి నెలకి సరిపడా సరుకులు అందివ్వడం జరిగింది ఆ కుటుంబ పరిస్థితి చూసుకుంటే. ప్రకాశం జిల్లా పొదిలి ఆ పొదిలిలో రాజీవ్ నగర్ కాలనీ ఉంది ఈ కాలనీ 38 సంవత్సరాలు క్రితం ఇందిరమ్మ కాలనీ అనే పేరు మీద 150 ఇల్లు సాంక్షన్ చేయబడి రాజీవ్ నగర్ కాలనీగా పేరు వచ్చింది. ఈ కాలనీలో ఒక కుటుంబం ఉంది ఈ కుటుంబం పెద్ద సుబ్బయ్య గారు ఇతను తాపీ మేస్త్రి గా కొంతకాలంగా పనిచేస్తూఉన్నారు వారి భార్య పార్వతి కొడుకు వీరాంజనేయులు తనకి తల సేమియా అనే వ్యాధి ఉంది వ్యాధి గురించి ఒక మాటలో చెప్పాలంటే నెలకి రెండుసార్లు రక్తమార్పిడి చేయకపోతే ప్రాణానికి ప్రమాదం ఇతనికి వచ్చే పింఛన్ తో పాటు వెంకటయ్య కూలి డబ్బులు కూడా కుమారుడు వీరాంజనేయులు వైద్యానికి ఖర్చు అవుతున్నాయి. ఇది ఇలా ఉంటే వెంకటయ్య గారు గత సంవత్సరం అనారోగ్య కారణాలవల్ల స్వర్గస్తులైనారు దీని తోటి వారి కుటుంబ పరిస్థితి మరి దిగజారినది ఆంజనేయులు ఆరోగ్యం పరిస్థితి సరిగా లేకపోవడంతో ఇల్లు గడవాలని ఆంజనేయులు అమ్మగారైన పార్వతి పనికి వెళుతూ ఉండేది ఒకరోజు వెళ్తే నాలుగు రోజులు అనారోగ్య కారణాలతో ఇంటిలోనే ఉండేది . దాతల సహాయం కొరకు చేయి చాచే వ్యక్తిత్వం లేనివారు దీనిని గమనించిన నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి సభ్యులు డి ఆంజనేయులు వారితో మాట్లాడి ఒక నెల నిత్యవసర వస్తువులు ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది. హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వాళ్లు ఇచ్చిన సహాయాన్ని ఈరోజు అనగా (22. డిసెంబర్.2024) నా పొదిలి రాజీవ్ నగర్ కాలనీ కి వెళ్లి వాళ్లతోటి మేమున్నామని ధైర్యం చెప్పి ఒక నెలకి సరిపడా నిత్యవసర వస్తువులు అందువడం జరిగింది అంతేకాకుండా వీరాంజనేయులు కు కావలసిన వైద్య ఖర్చుకు దాతల సహాయం అడిగి వీలైతే అవి కూడా అందిస్తామని ధైర్యం చెప్పడం జరిగింది. పార్వతి మరియు వారి కుమారుడు వీరాంజనేయులు ఈరోజు సరుకులు అందించిన హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ గారికి మరియు దుర్గారావు గారికి మరియు హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ నరసింహారావు మరియు రాష్ట్ర అధ్యక్షుడు %ు% ఆంజనేయులు , రాధా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపు పై నిరసన కార్యక్రమం

రేపల్లె డిసెంబర్ 23 జనం రిపోర్టర్: వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి మట నెరవేర్చే ధైర్యశాలి మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకుస్థానిక రేపల్లె నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ఈవూరు గణేష్ ఆధ్వర్యంలో నాడు ఎన్నికల కురుక్షేత్ర ప్రచారంలో నేటి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు " ప్రజా సుఖజీవనమే " తెలుగుదేశం పార్టీ లక్ష్యమంటూ మాట ఇచ్చిమట నిలబెట్టు కోలేదన్నారు. ఆరునూరైనా ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంట్ చార్జీలు పెంచ్చబోమని... తెలుగుదేశం పార్టీ మాట ఇస్తే మాటమీద నిలబడే తత్వమున్నచెప్పి పార్టీ అంటూ ఓట్లకోసం ఎంతటి దిగజారుడు తనానికైనా వడి గట్టే నారా చంద్రబాబు నాయుడు కల్లబొల్లి మాటలతో ప్రజలకు నమ్మబలికి ప్రమాణం చేసిన మాటమీద నిలబడకుండా నమ్మనవారిని నిలువునా నట్టింట్లో ముంచేసిన చందంగా ప్రజలపై పెను భారంగా విద్యుత్ చార్జీలను అమాంతంగా పెంచి ప్రజల జీవితాలను బజారుకీడ్చిరని, ఈ సందర్భంగా ది.27.12.24 వ తేదీ శుక్రవారం నాడు ఉదయం గం..10.30 ని...ఇసుకపల్లిలో గల విద్యుత్ ఏ.డి కార్యాలయము నందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది. డాక్టర్ గణేష్ అన్నారు.కావున... రేపల్లె నియోజకవర్గం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు , అభిమానులు, కార్యకర్తలు విరివిగా కుటుంబ సభ్యులవలే పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మనవిగణేష్ తెలియజేశారు.

## నూతన ఎస్సై ని సన్మానించిన ఎస్సీ యూత్



కోట్ పల్లి డిసెంబర్ 23(జనం రిపోర్టర్):కోట్ పల్లి మండల కేంద్రంలో నూతనంగా కోట్ పల్లి ఎస్సైగా అబ్దుల్ గఫర్ బాధ్యతలు చేపట్టడంతో కోట్ పల్లి ఎస్సీ యూత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో బహుమతిగా ఇచ్చారు. అనంతరం ఆయనను ఎస్సీ యూత్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ . అరుణ్ కుమార్ . ప్రవీణ్ కుమార్. శ్రీనివాస్. హరికృష్ణ. నవీన్. నరేష్. సాయి తేజ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ రైతు దినోత్సవం



ఎటపాక డిసెంబర్ 23జనం రిపోర్టర: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డిసెంబర్23: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రైతు దినోత్సవం కార్యక్రమం ఆర్థశాస్త్ర విభాగాధిపతి.జి.వెంకటరావు అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధి గా వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశానికి 5 వ ప్రధాన మంత్రి గా పని చేసిన చౌదరిచరణ్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకుని భార తప్రభుత్వం జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించిందనీ తెలిపారు. రైతులు నిత్యం శ్రమిస్తున్నారని ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాలను సరఫరా చేస్తున్నారనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయ రంగంలో అత్యున్నత స్థానంలో ఉందని తెలిపారు.ఆర్థ శాస్త్ర విభాగాధిపతి జి.వెంకటరావు మాట్లాడుతూ దేశానికి రైతులు వెన్నెముక లాంటి వారని ప్రజలందరు రైతు కష్టాన్ని గౌరవించాలనీ, దేశ భద్రత కు సరిహద్దులో సైనికుడు ఎంత అవసరమో,దేశ ప్రజల జీవనానికి రైతు పండించే పంటలు అంతే అవసరమని తెలిపారు విద్యార్థినీ, విద్యార్థులను'జై కిసాన్, జై జవాన్'అనే నినాదంతో చైతన్య పరిచారు.ఈకార్యక్రమంలో అధ్యాపకులు ఆర్.సిహెచ్ .నాగేశ్వరావు, యస్.అప్పనమ్మ, బి.శ్రీనివాసరావు, కె.శైలజ,డాక్టర్.వై.పద్మ, జి.హరతి, కె.శ్రీదేవి, కె.శకుంతల, కె.శ్రీలక్ష్మి. జి.సాయికుమార్, యన్.రమేష్ తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

## ముందు ఘనంగా రైతు దినోత్సవం జరిపారు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ డిసెంబర్ 23( జనం రిపోర్టర్): నవాబుపేట మండల కేంద్రంలో రైతు దినోత్సవ శుభ సందర్భంగా వివిధ గ్రామాల నుండి ఆదర్శ రైతులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ సెల్ అధ్యక్షుడు గుండాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల ఆదర్శ రైతులకు శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై రైతులకు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, సామ వెంకటరెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,శివప్రసాద్,మండల జనరల్ సెక్రెటరీ ఏక్బాల్, కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్,బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్,సీనియర్ నాయకులు తలారి రాజు,అశోక్,యాదయ్య,శామయ్య, ప్రభాకర్,సంగమేష్,గౌండ్ల సురేష్ గౌడ్,రాములు,గోపాల్,శివరాజ్,గోపాల్,బుచ్చయ్య, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ టిప్పు సుల్తాన్, అద్నాన్,భుజంగం,రాజశేఖర్,మాణిక్యం,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (జనం రిపోర్టర్): సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్రగార్లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (114) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని, ఈ సందర్భంగా ,క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు . ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 2025 నూతన విశాలాంధ్ర

## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్పీ రత్నం



మడకశిర డిసెంబర్ 23 జనం రిపోర్టర్: శ్రీ సత్య సాయి జిల్లా నూతనంగా విశాలాంధ్ర క్యాలెండర్ ను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రత్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యూరో చీఫ్ జయనందన్ రెడ్డి, గుడిబండ రిపోర్టర్ శివన్న,అమరాపురం సాగర్,విశాలాంధ్ర పత్రిక విలేఖరులు పాల్గొన్నారు

## టి యు టి ఎఫ్ సీనియర్ నాయకులు కర్ణాకర్ యూటీఎఫ్ లో చేరి

### వికారాబాద్ జిల్లా టియుటిఎఫ్ సీనియర్ నాయకులు బొల్లికరుణాకర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (జనం రిపోర్టర్): టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం ప్రధాన కార్యదర్శి ఏ రాములు టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వాన్ని తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతకు పాలసీకి కట్టుబడి ఉండి ముక్కు సూటిగా నిక్కచ్చితంగా పనిచేస్తున్న టి యస్ యుటిఎఫ్ లో తిరిగి చేరడం ఆనందంగా ఉందని కరుణాకర్ అన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగా రాజ్ లేని పోరాటం చేస్తూ ఉపాధ్యాయ పక్షపాతిగా ఎల్లవేళలా నిలుస్తుందని ఉపాధ్యాయులు సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని నిరంతరం విద్యాభివృద్ధికి కృషి చేయాలని విద్యుత్ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆ దిశగా యూట్యాబ్ పనిచేస్తుందని తెలిపారుజిల్లా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకటరత్నం, ఏ రాములు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి రాములు సి తిరుపతయ్య, జిల్లా కార్యదర్శులు రత్నం, బసప్ప, మండల ఉపాధ్యక్షురాలు కే మణెమ్మ మండల కార్యవర్గ సభ్యులు ప్రభాకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పరిష్కార వేదికలో నాలుగు ఫిర్యాదులు



మొగల్తూరు,డిసెంబరు23. జనం రిపోర్టర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నాలుగు ఫిర్యాదులు అందినట్టు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ తెలిపారు. మొగల్తూరు పంచాయతీ పెద్ద పల్లవపాలెం గ్రామానికి చెందిన కొప్పాడ సురేష్ తన ఇంటి వద్ద నుండి ప్రధాన రోడ్డుకు వచ్చే దారి మార్గాన్ని మూసివేయడంతో ఇబ్బందులు పడుతున్నామని న్యాయం చేయాలని ఫిర్యాదు అందించాడన్నారు. వివాదంలో ఉన్న తమ స్థలాలను సర్వేచేసి సమస్యను పరిష్కరించాలని మరో ముగ్గురు ఫిర్యాదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, డిటి సుగుణ సంధ్య, జేఈలు వెంకటేశ్వరరావు, మోహనరావు, ఏవో రహీమ్, మండల సర్వేయార్ ధనరాజ్,వివిధ శాఖల అధికారు లు పాల్గొన్నారు.

## నగరం పాలెం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా నజీర్ బేగ్



**/డిసెంబర్ 23(జనం రిపోర్టర్):** గుంటూరు పట్టణం నగరం పాలెం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన నజీర్ బేగ్ గారు. పిసిఆర్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చినారు. ఇదివరకు రేపల్లెలో ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహించారు. 2009 వ బ్యాచ్ కి చెందినవారు. బెల్లంకొండ, సత్తెనపల్లి స్టేషన్ లలో కూడా ఎస్ఐ గా విధులు నిర్వహించారు. వీరు ఉన్నత విద్యా కుటుంబంలో జన్మించినారు వీరి స్వస్థలం ఒంగోలు.

## కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డ్రైనేజ్ పనులు పూర్తి....





**రామగుండం /డిసెంబర్ 23(జనం రిపోర్టర్):** అంతర్గాం మండలం అకెనపల్లి గ్రామం లో గొల్ల వాడా కు 3 లక్షల 60 వేల రూపాయలు, ప్రభుత్వ ఇంట్రెస్ట్ డెవలప్మెంట్ పాడ్ ద్వారా డ్రైనేజ్ పనులు పూర్తి చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్ సహకారం తో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని కోఆర్డినేటర్ గాదె సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రైతు కూలీలతో కలసి వరి నాటు వేసి, వ్యవసాయం గురించి అడిగి తెలుసుకున్న మక్కన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు శ్రీమతి మనాలి ఠాకూర్....



**రామగుండం /డిసెంబర్ 23(జనం రిపోర్టర్):** మండలం పాలకుర్తి గ్రామంలో వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న తరుణంలో, పాలకుర్తి గ్రామ వ్యవసాయ కూలీలతో కలిసి వరి నాటు వేస్తూ, వ్యవసాయం గురించి వారిని అడిగి తెలుసుకుంటూ , ఈ పంట కాలంలో వరి దిగుబడి అత్యధికంగా వచ్చేలా కష్టపడి వరి దిగుబడి తీసుకుని రావాలని ఆ వ్యవసాయ రైతులకు సూచనలు చేశారు. ఈ యసంగి పంట లో కూడా రైతులు పండించిన సన్న వడ్లకు బొనస్ ఈ ప్రభుత్వం ఇవ్వనుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.



## నగరంపాలెం ఎస్ హెచ్ ఓ గా నజీర్ బేగ్



గుంటూరు **/డిసెంబర్ 23(జనం రిపోర్టర్):** గుంటూరు పట్టణం నగరంపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా షేక్ నజీర్ బేగ్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పి సి ఆర్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో రేపల్లె, బెల్లంకొండ, సత్తెనపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించారు. 2009 బ్యాచ్ కి చెందిన నజీర్ బేగ్ ఒంగోలులోని ఉన్నత విద్య కుటుంబంలో జన్మించారు.



## కేంద్ర హోంమంత్రి

### అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**మడకశిర డిసెంబర్ 23 జనంరి పోర్టర్: కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా జాతికి క్షమాపణ చెప్పాలి తన మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చెయ్యాలని వైయస్సార్ సిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ డిమాండ్ చేశారు**

# వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా నిర్వహణ..!!

### విద్యార్థుల ఆనందోత్సవ నృత్యాలు

### అందరినీ అలరించిన క్రిస్మస్ తాత..!!

### కులమతాలకతీతంగా సెమీ క్రిస్మస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో సోమవారం నాడు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలను పండగల నిర్వహించారు. పాఠశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాల నక్షత్రాలతో అలంకరించి సెమీ క్రిస్మస్ వేడుకలను ఉపాధ్యాయుల విద్యార్థుల మధ్య సెమీ క్రిస్మస్ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీసస్ గురించి సందేశం ఇచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు ప్రదర్శించిన క్రీస్తు జనన నాటక కంఠస్థ వాక్యాలు అభినయ నృత్యాలు యోసేపు మేరీ మాత వేషధారణలు క్రీస్తు పశువుల పాక అందరిని విశేషంగా ఆకర్షించాయి. పాఠశాలలో ఏర్పాటు చేసిన యేసు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మేరీ మాత పశువుల పాకలో బాలయేసుకు జన్మనివ్వడం దేవదూతలు గొర్రెల కాపర్ల ఆశీర్వాదాలు అందించడం వేగుచుక్క ప్రభు జన్మస్థానాన్ని తెలియజేపే సన్నివేశాలలో పాఠశాల ఉపాధ్యాయుల వేషధారణలతో అందరినీ అబ్బురపరిచారు. మేరీ మాత , యోసేపు, హేరోదు రాజు జ్ఞానులు, గొల్లల వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. క్రిస్మస్ తాత వేషధారణలో ఉపాధ్యాయులు విద్యార్థులు చాక్లెట్లు పంచారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన క్రిస్మస్ ప్రపంచానికే పెద్ద పర్వదినం అని కరుణామయుని బోధనలను అందరికీ మార్గదర్శకమని ఆమె తెలిపారు. లోకాన్ని రక్షించడం కోసం పాపని విమోచించడం కోసం రిక్తునిగా జన్మించిన క్రీస్తు జననం యావత్ ప్రపంచానికి శుభదినం అన్నారు. ఈ శుభ దినాన్ని మా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కళ్లకు కట్టినట్లు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు అన్నారు. బాల యేసుని వేడుకలలో భాగంగా విద్యార్థులు యేసు క్రీస్తును స్తుతిస్తూ పాడిన పాటలు నన్ను భావోద్వేగానికి గురి చేశాయన్నారు. మనం తెలిసి తెలియక చేసిన పాపాలను క్షమించడానికి ఈ భూమి మీద అవతరించిన శక పురుషుడు ఏసుక్రీస్తు అన్నారు. అందుకే డిసెంబర్ 25న క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని మనం క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకుంటున్నామన్నారు. క్రిస్మస్ పండుగ శాంతి సంతోషం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని సాటి మనిషి పై దయా కరుణ జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలని ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు. క్రీస్తు చూపెట్టిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా జీవించాలని ఆమె హితవు పలికారు. మనిషి మానవత్వంతో మసిలితే మహా పురుషుడిగా మారుతాడని ఏసుక్రీస్తు నిరూపించడం జరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థి సాటివారిపై మానవత్వాన్ని ప్రదర్శించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# రేపల్లె గడ్డ జూద క్రీడలకు అడ్డా

### నియోజకవర్గంలో విచ్చలవిడిగా జూద శిబిరాలు

### ముఖ్యనేత అనుచరులే నిర్వాహకులు

### అంతా శివార్పణం అంటున్న జూదరులు



రేపల్లె డిసెంబర్ 23 జనం రిపోర్టర్: నియోజక వర్గం జూద క్రీడలకు అడ్డాగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారపార్టీకి చెందిన ముఖ్యనేతల అనుచరులు జూద క్రీడల సాంప్రదాయాలకు తెరతీశారు. పేకాట ప్రధాన ఆదాయ వనరుగా చేసుకున్న నేతలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులకు పేకాట స్థావరాలు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించారు. జూదక్రీడలతో కోట్లు దండుకోవాలనేది శివుని లక్ష్యం అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పేకాటతో పాటు కోడి పందాల నిర్వహణ. బెల్టు షాపులు మద్యం నైట్ సేల్స్.. అక్రమ ఇసుక.. మట్టి మాఫియాలతో పాటు రేషన్ బియ్యం వ్యాపారం పెద్దఎత్తున చేస్తున్నరు. స్వయానా మంత్రి సోదరుడు కనుసన్నలలో విచ్చలవిడిగా జూదక్రీడలు పురుడు పోసుకున్నాయని స్వంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. నియోజకవర్గ ముఖ్యనేత కీలకమైన మంత్రి పదవిలో ఉండటంతో రాజధాని అమరావతికి పరిమితం అయ్యారు.నియోజకవర్గానికి అందుబాటులో లేకపోవడంతో పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడని కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు షాడో మంత్రులుగా వ్యవహరిస్తూ జూద క్రీడలను ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ స్వార్థం కోసం ధనార్జన ధ్యేయంగా పేకాట శిబిరాలు నడుపుతూ అంతా శివార్పణం అంటూ చెలరేగిపోతున్నారు. రేపల్లె పట్టణంలోనే పేకాట స్థావరాలు ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చు. నేతల కనుసలలో నడుస్తున్న పేకాట స్థావరాలు రేపల్లె నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో జోరుగా నడుస్తున్నాయి. జూదక్రీడల్లో కూటమి పార్టీ నేతలకు ముడుపులు అందుతున్నాయని... విమర్శకులు వాదిస్తున్నారు. ఒకప్రక్క ఎక్కడ అన్యాయం. అవినీతి. అక్రమా వ్యాపారాలు జరిగినా జనసేన పార్టీగా ప్రశ్నిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరిస్తుంటే మరో ప్రక్క జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు జూదక్రీడల్లో భాగస్వాములుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. బీజేపీ పార్టీకి చెందిన ఓ నేతకు పేకాట, కోడిపందాల నిర్వాహకులు నెలకు రూ.30 వేలు అందజేస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఆయా నేతలు పేకాటను ఆదాయం అనరుగా మలచుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోక వచ్చి ఆరు నెలలలో ఒక్కో నేత లక్షలాది రూపాయలు పేకాట శిబిరాలపై రోజువారి వేతనంగా లబ్ధి పొందుతున్నారు అంటే ఏ స్థాయిలో జూదక్రీడలు నడుస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిజాంపట్నం కేంద్రంగా పేకాట స్థావరాన్ని నడిపిన నాటి పాలకులు ఆ తర్వాత రేపల్లె పట్టణంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించారు. అయితే పేకాట, కోడిపందాలు ఇతర జూద క్రీడలలో నైపుణ్యం కలిగి వారిని పార్టీలతో సంబంధం లేకుండా అన్ని రాజకీయ పార్టీలు వాడుకుంటున్నారు. ఎవ్వరు అధికారంలో ఉన్న జూద క్రీడల నిర్వాహకులు మాత్రం పదిలంగ ఉంటూ తమ కార్యకలాపాలు ఎదెచ్ఛగా కొనసాగిస్తున్నారునే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణానికి చెందిన ఓ పేకాట నిర్వాహకుడు అధికారులను, నాయకులను ప్రసన్నం చేసుకుంటూ కొంతకాలంగా నగరం మండలం సపోటా తోటలో పేకాట స్థావరాన్ని నడిపాడు. అక్కడ పేకాటలో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో తాత్కాలికంగా నిలుపుదల చేశారు. అనంతరం తమ పేకాట విడిదిని మొర్తోట కృష్ణా నది పాయలో ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం పట్టణంలోని ఉప్పుడి పంచాయితీలో ఉన్న వెంచర్లో యదేచ్ఛగ రాత్రి, పగలు పేకాట స్థావరాన్ని నడిపిస్తున్నారు. ఇవి కాక పట్టణంలో మరో నాలుగు, ఐదు స్థావరాలు నాయకుల ఇళ్ల వద్ద ఏర్పాటు చేయడం విశేషం. తెలుగుదేశం పార్టీ కార్యాలయ ద్వితీయ శ్రేణి నాయకుల కనుసన్నల్లో కోటరీగా ఏర్పడిన కొందరు స్వార్థపరులు శివనామస్మరణ చేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రతి విషయంలోనూ ఆదాయ వనరులను చూస్తూ అందిన కాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేకాట, కోడిపందాలు, వెంచర్ల వేసిన వారి దగ్గర డబ్బులు మట్టి మాఫియా, రేషన్ మాఫియా, లిక్కర్ ఇలా ఆదాయ వనరుగా ఉన్న దేన్ని వదలకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్య నేత ప్రధాన అనుచరుడుగా చలామణి అవుతున్న ఓ వ్యక్తి అన్ని తానై వ్యవహరిస్తున్నాడని విమర్శలు ఉన్నాయి. పోలీస్ స్టేషన్ సెటిల్మెంట్లు దగ్గర నుండి రియల్ ఎస్టేట్ కు సంబంధించిన లావాదేవీలు ఆర్థిక వివాదాలు పోలీస్ కేసులు, భూ వివాదాలు తదితర అన్ని విషయాలను పరిష్కరించేందుకు సెటిల్మెంట్లు చేసేందుకు కార్పొరేట్ స్థాయిలో పట్టణంలో ఓ కార్యాలయాన్ని ప్రారంభించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ అధినేత కళ్ళుగప్పి ద్వితీయ శ్రేణి నాయకులు వీరా విహారం చేయడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే విపరీతమైన ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ముఖ్య నేత కళ్ళు తెరిచి జరుగుతున్న వాస్తవ పరిస్థితులను గమనించి నియోజకవర్గానికి అందుబాటులో ఉండి నష్ట నివారణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో ఇబ్బందులూ ఎదుర్కోవలసి వస్తోందిని ప్రజలు, శ్రేయోభిలాషులు హెచ్చరిస్తున్నారు...

## విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన సీతారాముల ఆలయం...మురుమూరు



ఎటపాక డిసెంబర్ 23జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం మురుమూరు గ్రామంలో గ్రామస్తులు మరియు దాతల సహాయ సహకారాలతో నూతన రామాలయము నిర్మాణం పూర్తి చేసి ఈనెల 25 న ఉదయం 5 గంటలకు మంగళ తోరణములతో అలంకరణ చేసి గోపూజ, స్వామి వారి ఊరేగింపు, పూలాభిషేకం,పాలాభిషేకం వివిధ నదుల జలాలతో జలాధివాసం,ధాన్యాభిషేకం హోమాలు మొదలైన తంతులు నిర్వహించి తదుపరి రోజు 26 వ తేదీన గురువారం ఉదయం హోమంతో ప్రారంభమై ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని,అనంతరం శాంతి కళ్యాణం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని రాములు వారి కృపకు పాత్రులు కాగలరు అని మురుమూరు ఆలయ కమిటీ మరియు చింతూరు డివిజన్ సమరసత సేవా ఫౌండేషన్ వారు తెలియజేశారు.

## నారే గూడెం గ్రామంలో ఘనంగా మైసమ్మ ఊరడమ్మ బోనాలు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :నవాబుపేట్ డిసెంబర్ 23 (జనం రిపోర్టర్): నవాబుపేట మండల పరిధిలోని నారెగుడా గ్రామంలో ఊరడమ్మ,మైసమ్మ, ఈదమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామ పెద్దలు, బుధవారం నాడు బోనం ఎత్తనున్న జోగిని శ్యామల. నారెగూడ లో ఘనంగా మైసమ్మ, ఊరడమ్మా భోనాలు. మండల పరిధిలో ని నారెగూడ గ్రామం లో ఇటీవల నిర్మించిన మైసమ్మ, ఈదమ్మ దేవాలయాల ప్రారంభోత్సవం, గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు పర్మయ్య, తిరుపతి రెడ్డి, గ్రామ పెద్ద రఘునందరెడ్డి, నాగిరెడ్డి, మైపాల్ రెడ్డి, అనంతయ్య, హన్మయ్య, శివరాజ్, శేఖర్ రెడ్డి, గోపాల్, బాలరాజ్, దేవకుమార్, రాజు, కృష్ణ, శివకుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## కులాంతర వివాహం చేసుకుంటే రూ.25 లక్షల ఆర్థిక సాయం లేదా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి డి ఎచ్ పి ఎస్ హనుమంతు డిమాండ్



మడకశిర డిసెంబర్ 23 జనంరి పోర్టర్: శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర కులాంతర వివాహం చేసుకున్న వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ క్యాస్ట్ ఇన్సెంటివ్ స్కీమ్ కింద రూ.25 లక్షల ఆర్థికసాయం అందించాలని అందులో సబ్సిడీ క్రింద 15 లక్షలు మరియు 10 లక్షల రూపాయల లోనూ రూపంలో ఇచ్చి కులనిర్మూలనకు తోడ్పాటునందించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు,కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రులు కులనిర్మూలనకు చేస్తున్న కృషి మరవలేనిదన్నారు అదే మాదిరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఆలోచన చేయాలన్నారు ముఖ్యంగా వధూవరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాసులై ఇద్దరిలో ఒకరు కచ్చితంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలని. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండి అబ్బాయికి 21 ఏళ్లు పూర్తై ఉండి పెళ్లైన నెలలోపే అప్లై చేసుకున్న వారికి ఆర్థిక సహాయం అందించాలని తొలి వివాహానికి మాత్రమే ఈ స్కీమ్ వర్తింప చేయాలని మరి ముఖ్యంగా వారిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రభుత్వపు ఉద్యోగం ఇచ్చి ఆదుకున్నట్లయితే భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కలలుగన్న కుల నిర్మూలన సాధ్య మవుతుందన్నారు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ దిశగా అడుగులు వేయాలని కుల నిర్మూలనకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు

## 27న విద్యుత్ బిల్లులపై రాష్ట్రవ్యాప్త ఆందోళన..



గుంటూరు/డిసెంబర్ **23(జనం రిపోర్టర్):** వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలతో సంయుక్తంగా ర్యాలీగా వెళ్లి విద్యుత్ కార్యాలయాల వద్ద ఆందోళన, వినతిపత్రాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు అంబటి రాంబాబు సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పోరుబాట పోస్టర్ ను ఆవిష్కరించారు. విద్యుత్ కార్యాలయాల వద్ద ఏ ఈ, డి ఈ లకు వినతి పత్రాలు అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఉమ్మడి గుంటూరు పార్లమెంట్ పరిశీలకులు మోదుగల వేణుగోపాల్ రెడ్డి , మేయర్ కావటి మనోహర్ నాయుడు, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా , తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డైమండ్ బాబు , మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ వేమారెడ్డి , పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

